దివ్యశ్రీని సన్మానిస్తున్న తహసీల్దార్ ఎండీ వకీల్

గ్రూప్-2 ఫలితాల్లో జూనియర్ అసిస్టెంట్ ప్రతిభ

ధర్మారం, మార్చి 11: మండల కేంద్రంలోని తహసీల్దార్ కార్యాలయంలో జూనియర్ అసిస్టెంట్‌గా పనిచేస్తున్న మూటపల్లి దివ్యశ్రీ మంగళవారం విడుదలైన టీజీపీఎస్సీ గ్రూప్-2 ఫలితాలలో 169 ర్యాంక్ ను సాధించి సత్తా చాటింది. ధర్మారం మండల కేంద్రానికి చెందిన మూటపల్లి భారతి- తిరుపతి దంపతులకు దివ్యశ్రీ, తేజశ్రీ, నవ్య శ్రీ కూతుర్లు సంతానం. తల్లి గృహిణి, తండ్రి తిరుపతి ధర్మారంలో జువెలరీ షాపు నిర్వహిస్తున్నాడు. వీరి పెద్ద కూతురు దివ్యశ్రీ ఉన్నత విద్యనభ్యసించి ప్రభుత్వ ఉద్యోగాల ప్రిపేర్ అవుతున్నది. గత బీఆర్ఎస్ ప్రభుత్వంలో 2019లో వీఆర్వోగా ఉద్యోగం సాధించి జూలపల్లి తహసీల్దార్ కార్యాలయంలో ఏడాదిన్నర పాటు విధులు నిర్వహించింది. 2021 లో గ్రూప్-4 లో జూనియర్ అసిస్టెంట్ ఉద్యోగం సాధించి ప్రస్తుతం తహసీల్దార్ కార్యాలయంలో పనిచేస్తుంది. ఉద్యోం చేస్తూనే గ్రూప్-2 ఉద్యోగాలకు సన్నద్ధమైంది. తాజాగా విడుదలైన గ్రూప్ -2 ఫలితాల్లో 169 ర్యాంకు సాధించిది. ఆమెకు 385.245 మార్కులు వచ్చాయి. తహసీల్దార్ ఎండీ వకీల్ ఆధ్వర్యంలో సిబ్బంది సన్మానించి అభినందించారు. అలాగే ఆమె సోదరి తేజశ్రీ గత ఏడాది డిసెంబర్- 2024లో విడుదలైన టీజీపీ ఎస్సీ గ్రూపు -4 ఫలితాల్లో వైద్య విధాన పరిషత్ విభాగంలో జూనియర్ అసిస్టెంట్ గా ఉద్యోగాన్ని సాధించి ప్రస్తుతం రామగుండం మెడికల్ కళాశాలలో విధులు నిర్వర్తిస్తోంది. ఇద్దరు అక్క చెల్లెలు ప్రభు త్వ ఉద్యోగాలకు ఎంపిక కావడం విశేషం. దివ్యశ్రీ గ్రూప్-2 లో మెరుగైన ర్యాంకు సాధించడంపై ఆమె తల్లిదండ్రులు భార తి- తిరుపతి ఆనందం వ్యక్తం చేశారు.

ప్రభుత్వ వైద్యసేవలను వినియోగించుకోవాలి

చెక్కులు అందజేస్తున్న ఎమ్మెల్యే విజయరమణారావు

ఎమ్మెల్యే విజయరమణారావు

పెద్దపల్లి టౌన్, మార్చి11: జిల్లా ప్రజలకు ప్రభుత్వ ప్రధాన దవాఖానలో మెరుగైన వైద్య సేవలందుతున్నాయని, ప్రజలు వినియోగించుకోవాలని ఎమ్మెల్యే విజయ రమణారావు విజ్ఞప్తి చేశారు. జిల్లా కేంద్రంలోని ఆర్‌కే గార్డెన్‌లో మంగళవారం పలువురికి సీఎంఆర్ఎఫ్ చెక్కులు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. ప్రభుత్వ దవాఖనాలో అన్ని సౌకర్యాలు కల్పిస్తామని చెప్పారు. నియోజకవర్గంలోని 471 మందికి సీఎంఆర్ఎఫ్, పట్టణానికి చెందిన 86 మందికి కల్యాణ లక్ష్మి, షాదీముబారక్ చెక్కులు అందజేశారు. ఇక్కడ జిల్లా గ్రంథాయ సంస్థ చైర్మన్ అంతటి అన్నయ్యగౌడ్, తహసీల్దార్ రాజయ్య, మార్కెట్ కమిటీ చైర్మన్ ఈర్ల స్వరూప, నాయకులు కడార్ల శ్రీనివాస్, గండేటి ఐలయ్యయాదవ్, సందనవేణ రాజేందర్, కొమ్ము శ్రీనివాస్, సామ శంకర్, నూగిల్ల మల్లయ్య, రమేశ్‌గౌడ్, సంపత్, శ్రీనివాస్ తదితరులు అధిక సంఖ్యలో ప్రజలు హాజరైయ్యారు.

సుల్తానాబాద్, మార్చి 11 : స్థానిక వ్యవసాయ మార్కెట్ కమిటీ ఆవరణలో 38 మందికి రూ. 38 కల్యాణలక్ష్మి, షాది ముబారక్ చెక్కులను ఎమ్మెల్యే విజయ రమణారావు మంగళవారం పంపిణీ చేశారు. అనంతరం 6,7వ వార్డుల్లో సీసీ రోడ్డు నిర్మాణ పనులకు శంకుస్థాపన చేశారు. కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ అంతటి అన్నయ్యగౌడ్, ఏఎంసీ చైర్మన్ మినుపాల ప్రకాశ్ రావు, సింగిల్ విండో చైర్మన్ శ్రీగిరి శ్రీనివాస్, నాయకులు సాయిరి మహేందర్, చింతల రాజు, దున్నపోతుల రాజయ్య, జానీ, పల్ల వాసు తదితరులున్నారు.

వినూత్న ఆలోచనలు.. ఉపాధి మార్గాలు

కలెక్టర్ కోయ శ్రీహర్ష

పోస్టర్ విడుదల చేస్తున్న కలెక్టర్ కోయ శ్రీహర్ష

పెద్దపల్లి, మార్చి11: చిన్న ఐడియా జీవితాన్ని మార్చేసే అవకాశముందని, చుట్టూ ఉన్న చిన్న చిన్న సమస్యల పరిష్కారానికి వినూత్న ఆలోచనల నుంచి వచ్చేనవే స్విగ్గి, ఓయో, రాపిడో, ఓలా లాంటి కంపెనీలని కలెక్టర్ కోయ శ్రీహర్ష పేర్కొన్నారు. వీ -హబ్ ఆధ్వర్యంలో కలెక్టరేట్‌లో మంగళవారం నిర్వహించిన ఐడియేషన్ బూట్ క్యాంపులో కలెక్టర్ మాట్లాడారు. యువత వినూత్న ఆలోచనలు... ఉపాధి మార్గాలు కావాలని ఆకాంక్షించారు. ఏదైనా సమస్య పరిష్కారానికి కొత్త ఆలోచనలతో వస్తే, అది కార్యరూపం దాల్చేందుకు అవసరమైన ఫైనాన్స్ సపోర్ట్, మార్కెటింగ్, ప్రొడక్ట్ తయారీ వంటి వివిధ దశల్లో వీ -హబ్ సహకరిస్తుందన్నారు. వీ -హబ్ అసోసియేట్ డైరెక్టర్ ఊహ మాట్లాడుతూ, 2018లో వీ-హబ్‌ను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. సోషల్ ఇంపాక్ట్‌లో భాగంగా మహిళలకు నైపుణ్య శిక్షణ కార్యక్రమాలు, పారిశ్రామిక వేత్తలుగా తీర్చిదిద్దేందుకు 17 - 23 ఏళ్లలోపు యువతకు శిక్షణ అందిస్తుందన్నారు. అనంతరం ఇన్‌స్పెక్షన్ టూ ఇంపాక్ట్ పోస్టర్‌ను విడుదల చేశారు. కార్యక్రమంలో వీ -హబ్ సంచాలకులు జహీద్ అక్తర్ షేక్, డీఆర్డీవో ఎం కాళిందిని, స్టూడెంట్ ప్రోగ్రామ్ లీడ్ జై, ప్రాజెక్టు కో-ఆర్డినేటర్ సాయిరాం, లీడ్ బ్యాంక్ మేనేజర్ వెంకటేశ్, జిల్లా పరిశ్రమల అధికారి కీర్తికాంత్, ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ మురళి, గోదావరిఖని డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ ఉష, సంబంధిత అధికారులు, విద్యార్థులు పాల్గొన్నారు.

త్వరలో మహిళా సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్

మహిళలకు వ్యాపార అభివృద్ధి, స్కిల్ డెవలప్‌మెంట్ శిక్షణ అందించేందుకు జిల్లాలో మహిళా సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్‌ను వీ-హబ్ సహకారంతో త్వరలో ఏర్పాటు చేయనున్నట్లు కలెక్టర్ కోయ శ్రీహర్ష తెలిపారు. కలెక్టరేట్‌లోని సమావేశ మందిరంలో స్వశక్తి మహిళ సంఘాలకు నిర్వహించిన వ్యాపార అభివృద్ధి శిబిరం కార్యక్రమంలో కలెక్టర్ మాట్లాడారు. స్వశక్తి మహిళ సంఘాలు వ్యాపారాల అభివృద్ధి, ఎంఎస్ఎంఈపై అవగాహన పెంచుకోవాలని, నైపుణ్య అభివృద్ధి, అవకాశాలు అందిపుచ్చుకొని ఆదాయాన్ని పెంచుకోవాలన్నారు.

తాగునీటి ఎద్దడి తలెత్తకుండా చర్యలు

జిల్లాలో ఎక్కడా తాగు నీటి ఎద్దడి తలెత్తకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలని కలెక్టర్ కోయ శ్రీహర్ష సంబంధిత అధికారులను ఆదేశించారు. మంగళవారం కలెక్టరేట్‌లో తాగు నీటి సరఫరా, ఎల్ఆర్ఎస్, ఇందిరమ్మ ఇండ్ల పై స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ అరుణ శ్రీ తో కలిసి కలెక్టర్ సంబంధిత అధికారులతో సమావేశయమ్యారు. తాగు నీటి సరఫరాలో భాగంగా చేపట్టిన పనులు, ప్రస్తుతం నీటి సరఫరా జరుగుతున్న ఆవాసాలు, వాటర్ సోర్స్, ఇబ్బందులు, పెండింగ్ ఎల్ఆర్ఎస్ దరఖాస్తులు, క్లియర్ చేసిన దరఖాస్తుల ఫాలో అప్ తదితర అంశాలపై అధికారులను కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. జిల్లాలోని 13 గ్రామీణ మండలాల్లో పైలెట్ గ్రామాన్ని ఎంపిక చేసి మొత్తం 1919 ఇందిరమ్మ ఇండ్ల మంజూరు పత్రాలు పంపిణీ చేశామని, ఈ ఇండ్ల నిర్మాణానికి మార్కింగ్ జియో ట్యాగింగ్ ప్రక్రియ త్వరగా పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. సమావేశంలో మిషన్ భగీరథ ఇంట్రా ఈఈ గంగాధర శ్రీనివాస్, మిషన్ భగీరథ గ్రిడ్ ఈఈ పూర్ణ చందర్ రావు ,డీపీవో వీరి వీర బుచ్చయ్య, జడ్పీసీఈవో నరేందర్, హౌసింగ్ పీడీ రాజేశ్వర్, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

విద్యార్థులను అభినందించిన కలెక్టర్

పెద్దపల్లి/కాల్వశ్రీరాంపూర్, మార్చి11: ఈనెల 9న జిల్లా కేంద్రంలోని ఎంబీ గార్డెన్స్‌లో జరిగిన జాతీయస్థాయి ఓపెన్ కుంగ్ ఫూ, కరాటే ఛాంపియన్ షిప్-2025 పోటీల్లో జిల్లా ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులు ప్రతిభ చూపి పతకాలు సాధించారు. కాల్వ శ్రీరాంపూర్ మండలంలోని వెన్నంపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు చెందిన విద్యార్థులు మూడు బంగారు పథకాలు, కూనారం పాఠశాల విద్యార్థులు బంగారు పతకం, మంగపేట పాఠశాల విద్యార్థులు రెండు వెండి పథకాలు సాధించారని వివరించారు. ఇక్కడ ఉపాధ్యాయులు, పీఈటీ దుర్గాప్రసాద్, కరాటే మాస్టర్ రమేశ్ ఉన్నారు.

బీమా చెక్కు అందజేత

పెద్దపల్లి, మార్చి11: పీఎంజేజేబీవై ప్రీమియం చెల్లించిన నూనె రవి ఇటీవల గుండెపోటుతో మరణించిగా, అతని భార్య నూనె లక్ష్మికి రూ. 2 లక్షల బీమా చెక్కును కలెక్టర్ కోయ శ్రీహర్ష మంగళవారం కలెక్టరేట్‌లో అందించారు. ఇండియా పోస్ట్ పేమెంట్ బ్యాంకు ద్వారా ఏడాదికి రూ. 436 ప్రీమియం చెల్లిస్తే రూ. 2 లక్షల బీమా వర్తిస్తుందని చెప్పారు. పెద్దపల్లి లీడ్ బ్యాం కు మేనేజర్ వెంకటేశ్, ఇండియన్ పోస్ట్ పేమెంట్ సీనియర్ మేనేజర్ కొట్టే శ్రీనివాస్, మేనేజర్ మోహన్ సాయి, పాల్గొన్నారు.

ఏసీపీ విచారణ

ఫర్టిలైజర్‌సిటీ, మార్చి 11: ఈ నెల 8న గోదావరిఖని మున్సిఫ్ కోర్టులో జరిగిన పరస్పర అట్రాసిటీ కేసులపై మంగళవారం ఏసీపీ మడత రమేశ్ విచారణ చేపట్టారు. ఈ మేరకు సంఘటన స్థలంలో ఇరుపార్టీల ఫిర్యాదుల నుంచి వివరాలను అడిగి తెలుసుకొని వీడియో రికార్డు చేశారు.

ఓసీపీ 5 తనిఖీ

గోదావరిఖని, మార్చి11: ఆర్జీ-1లోని సింగరేణి ఓసీపీ 5ని మంగళవారం సేఫ్టీ జీఎం చింతల శ్రీనివాస్ తనిఖీ చేశారు. ఓసీపీలోని స్టాచుటరీ రిజిస్టర్లు, రికార్డులను పరిశీలించి తగు సూచనలు చేశారు. తదుపరిక్వారీ పని స్థలాలు, డంప్‌యార్డును సందర్శనతో తనిఖీ చేసి భద్రతకు తీసుకుంటున్న చర్యలను సమీక్షించి సూచనలు చేశారు.

40 నెలల్లో 800మెగావాట్ల ప్లాంటును పూర్తి చేయాలి

సింగరేణి సీఎండీ బలరాం నాయక్

మాట్లాడుతున్న సీఎండీ

గోదావరిఖని, మార్చి 11: మంచిర్యాల జిల్లా జైపూర్ వద్ద 1200మెగావాట్ల సింగరేణి థర్మల్ విద్యుత్ కేంద్రం ప్రాంగణంలో చెపట్టనున్న మరో 800మెగావాట్ల థర్మల్ ప్లాంటు నిర్మాణాన్ని 40 నెలల్లో పూర్తి చేయాలని సింగరేణి సీఎండీ బలరాం నాయక్ పేర్కొన్నారు. హైదరాబాద్‌లోని సింగరేణి భవన్‌లో మంగళవారం జరిగిన థర్మల్ ప్లాంటు నిర్మాణానికి సంబంధించి బీహెచ్ఈఎల్‌తో ఒప్పందం సందర్భంగా సీఎండీ మాట్లాడారు. ప్లాంటు పూర్తితో ఏడాదికి రూ. 300 కోట్ల లాభాలు ఉంటాయన్నారు. ఈ ఒప్పందం ప్రకారం బీహెచ్ఈఎల్ సంస్థ విద్యుత్ కేంద్రానికి సంబంధించిన బాయిలర్స్, టర్బన్స్, జనరేటర్ల ఏర్పాటుతో అన్ని రకాల సివిల్ నిర్మాణ పనులను నాలుగేళ్లలో పూర్తి చేయాల్సి ఉంటుందన్నారు. ఇక్కడ సింగరేణి డైరెక్టర్లు ఎల్వీ సూర్యనారాయణ, డీ సత్యనారాయణ, ఎగ్జిక్యూటీవ్ డైరెక్టర్(కోల్ మూమెంట్) ఎస్‌డీఎం సుభానీ, సింగరేణి విద్యుత్ విభాగం ఉన్నతాధికారులు, బీహెచ్ఎల్ జీఎం, హెడ్ పార్థసారథి దాస్, జీఎం జోగేశ్ గులాటి, అధికారులు ఉన్నారు.

ఖనిజాభివృద్ధి సంస్థతో సింగరేణి సంసిద్ధం

ఖనిజాల ఉత్పత్తిలో అంతర్జాతీయ అనుభవం ఉన్న జాతీయ ఖనిజాభివృద్ధి సంస్థ బొగ్గు, క్రిటికల్ మినరల్స్ మైనింగ్(ఎన్ఎండీసీ)లో పరస్పరం కలిసి నడిచేందుకు సింగరేణి సంసిద్ధంగా ఉందని సింగరేణి సీఎండీ బలరాం తెలిపారు. మంగళవారం హైదరాబాద్‌లోని సింగరేణి భవన్‌లో జరిగిన ఎన్ఎండీసీ సీఎండీ అమితావ ముఖర్జీ, డైరెక్టర్లతో జరిగిన సమావేశంలో బలరాం పేర్కొన్నారు. ఈ సందర్భంగా బొగ్గు ఉత్పత్తిలో సింగరేణి సాంకేతికత, మానవ వనరులపై ప్రత్యేక ప్రజెంటేషన్ ఇచ్చారు. రాష్ట్ర ప్రభుత్వ సహకారంతో చెపడుతున్న సింగరేణి వ్యాపార విస్తరణ చర్యలు వివరించారు. ఇక్కడ ఎన్ఎండీసీ డైరెక్టర్లు విశ్వనాథ సురేశ్, వినయ్‌కుమార్, జయ్‌దీప్, దాస్‌గుప్తా, ప్రయదర్శిని, సింగరేణి గైరెక్టర్లు ఎల్వీ సూర్యనారాయణ, వెంకటేశ్వర్లు, కోల్ మూమెంట్ ఈడీ ఎస్‌డీఎం సుభానీ, జీఎం సుబ్బారావు ఉన్నారు.

ఇసుక రవాణా ఇంకెప్పుడు బంద్ అయితది?

మాట్లాడుతున్న బీఆర్ఎస్ నాయకులు

రామగిరి, మార్చి 11: అసెంబ్లీ ఎన్నికలకు ముందు తాము అధికారంలోకి వచ్చిన రెండు రోజుల్లోనే ఇసుక రవాణా బంద్ చేయిస్తా అని ఇచ్చిన మంత్రి శ్రీధర్ బాబు మాట నిలబెట్టుకోవాలని బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు శెంకేషి రవీందర్ కోరారు. సెంటినరీకాలనీలో మంగళవారం ఆయన విలేకరులతో మాట్లాడారు. ఎన్నికల సమయంలో బీఆర్ఎస్ నాయకులు ఇసుక కొల్లగొడుతున్నారని అప్పుడు విమర్శలు చేసి, ఇప్పుడు మంత్రిగా ఎందుకు చర్యలు తీసుకోవడం లేదని ప్రశ్నించారు. ఇసుక లారీలు ప్రజల ప్రాణాలు తీస్తున్నా మంత్రి పట్టించుకోకపోవడం దారుణమన్నారు. పెద్దపల్లి ఎమ్మెల్యే విజయరమణారావు అక్కడ మానేరులో ఒక్క క్వారీ కూడా నడవకుండా చర్యలు చేపడితే, మంత్రి శ్రీధర్ బాబు ఎందుకు చర్యలు తీసుకోవడం లేదని ప్రశ్నించారు. క్వారీలను బంద్ చేసి ఇసుక రవాణా ఆపకపోతే రాబోయే రోజుల్లో ప్రజలు తిరగబడడం ఖాయమని హెచ్చరించారు. సమావేశంలో మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ పూదరి సత్యనారాయణగౌడ్ , రైతుబంధు అధ్యక్షుడు మేదరవేని కుమార్ యాదవ్, బీఆర్ఎస్ పట్టణ అధ్యక్షుడు కాపురవేన భాస్కర్, మాజీ ఎంపీటీసీ ధర్మల రాజసంపత్, నాయకులు కన్నూరి శ్రీశైలం, దామెర శ్రీనివాస్, మాచీడి సమ్మయ్య పాల్గొన్నారు.

రూ. కోటి ఎక్స్‌గ్రేషియా చెల్లించాలి

మాట్లాడుతున్న బీఆర్ఎస్ నాయకులు

కమాన్‌పూర్, మార్చి11: ఇసుక లారీలు ఢీకొని మృతి చెందిన కుటుంబాలకు రాష్ట్ర ప్రభుత్వం రూ. కోటి ఎక్స్‌గ్రేషియాతో పాటు కుటుంబంలో ఒకరికి ఉద్యోగం ఇవ్వాలని బీఆర్ఎస్ నాయకులు డిమాండ్ చేశారు. కమాన్‌పూర్ ప్రెస్‌క్లబ్‌లో మంగళవారం వారు విలేకరులతో మాట్లాడారు. విచ్చల విడిగా నడుస్తున్న ఇసుక లారీలతో రహదారులు రక్తసిక్తంగా మారుతున్నాయని ఆందోళన వ్యక్తం చేశారు. నాడు ప్రతిపక్షంలో ఉన్నప్పుడు ప్రగల్భాలు పలికి, నేడు అధికారంలోకి వచ్చి ఏడాది గడిచినా ఎందుకు నియంత్రించలేక పోతున్నారని మంత్రి శ్రీధర్‌బాబును ప్రశ్నించారు. నీటితో నిండు కుండలా కళకళలాడే గోదవరిని కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చాక ఎడారిగా మార్చిందని ఆగ్రహం వ్యక్తం చేశారు. విచ్చల విడిగాకొనసాగుతున్న ఇసుక రవాణాకు అడ్డుకట్ట వేస్తేనే రోడ్లపై జరిగే ప్రమాదాలు ఆగుతాయన్నారు. బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు తాటికొండ శంకర్, మహిళా అధ్యక్షురాలు పొన్నం రాజేశ్వరి, యూత్ అధ్యక్షుడు బొమ్మగాని అనిల్‌గౌడ్, మాజీ సర్పంచ్ కొండ వెంకటేశ్, ఏఎంసీ మాజీ చైర్మన్ గుర్రం లక్ష్మీమల్లు, మాజీ ఉప సర్పంచులు పోలుదాసరి సాయికుమార్, సతీశ్, బీఆర్ఎస్వీ మండల అధ్యక్షుడు కొయ్యడ కుమార్ యాదవ్, నాయకులు నీలం శ్రీనివాస్, తోట రాజ్‌కుమార్, సుధాకర్, సురేశ్ పాల్గొన్నారు.

మంత్రి శ్రీధర్‌బాబు బాధ్యత వహించాలి

రామగిరి, మార్చి 11: ఇసుక లారీలతో జరుగుతున్న ప్రమాదాలకు మంత్రి శ్రీధర్‌బాబు బాధ్యత వహించాలని బీజేపీ రాష్ట్ర నాయకుడు చల్లా నారాయణ రెడ్డి అన్నారు. సోమవారం రాత్రి ఇసుక లారీ ఢీకొన్న ప్రమాదంలో కల్వచర్లకు చెందిన దొంతుల వాణి మృతి చెందగా, బాధిత కుటుంబాన్ని మంగళవారం ఆయన పరామర్శించారు. అనంతరం ఆయన మాట్లాడారు. మంథని నియోజకవర్గంలో మరో ప్రాణాన్ని ఇసుక లారీ బలి తీసుకుందని, దీనికి కాంగ్రెస్ ప్రభుత్వం, మంత్రి శ్రీధర్ బాబే కారణమని అన్నారు. ఇప్పటికే మంథని నియోజకవర్గంలో దాదాపు 35 మందిని ఇసుక లారీలు బలిగొన్నాయని ఆరోపించారు. బాధిత కుటంబాలను ఆదుకున్నారా అని ప్రశ్నించారు. ప్రాణాలు కోల్పోయిన ప్రతీ కుటుంబానికి రూ.25 లక్షలు టీఎస్ఎండీసీ ద్వారా ఇప్పించాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ శ్రీనివాస్, బీజేపీ సీనియర్ నాయకులు శ్రీధర్, రాజు తదితరులు పాల్గొన్నారు.

డబుల్ రోడ్డు నిర్మాణానికి నిధులు మంజూరు

ముత్తారం, మార్చి 11: ఖమ్మంపల్లి పంచాయతీ నుంచి జయశంకర్ భూపాలపల్లి జిల్లా కేంద్రం వరకు డబుల్ రోడ్డు నిర్మాణానికి రూ.33.70 కోట్లు మంజూరయ్యాయి. గత బీఆర్ఎస్ ప్రభుత్వంలో రోడ్డుకు నిధులు మంజూరు కాగా, ఫారెస్ట్ నుంచి క్లియరెన్స్ లేక నిధులు నిలిచిపోయాయి. పుట్ట మధుకర్ పెద్దపల్లి జడ్పీ చైర్మన్‌గా ఉన్నప్పుడు ఫారెస్టు క్లియరన్స్ కోసం చేసిన ప్రయత్నాలు ప్రస్తుతం కొలిక్కివచ్చాయి. జీవో 113 ద్వారా రూ. 33. 70 కోట్లు మంజూరు చేయించారు. ఖమ్మంపల్లి నుంచి భూపాలపల్లికి 42 కిలోమీటర్ల దూరం ఉండగా, ఈ రోడ్డు నిర్మాణంతో 18 నుంచి 20 కిలోమీటర్ల దూరం తగ్గుతుంది.

విద్యుత్ టవర్ ఎక్కి ఆత్మహత్యాయత్నం

జ్యోతినగర్, మార్చి 11: ఎన్టీపీసీలోని మేడిపల్లి సెంటర్‌లో ఓ వ్యక్తి విద్యుత్ టవర్ ఎక్కి హంగామా చేసిన ఘటన పట్టణంలో కలకలం సృష్టించింది. వివరాలిలా ఉన్నాయి. బిహార్‌కు చెందిన గెదం అజయ్ పట్టణంలోని స్థానిక అన్నపూర్ణకాలనీలో ఉంటున్నాడు. తమ ప్రాంతానికి చెందిన మహిళ తనతో మాట్లాడటం లేదని విద్యుత్ టవర్ ఎక్కి దాదాపు గంటన్నర పాటు బెదిరింపులకు పాల్పడ్డాడు. గోదావరిఖని ఏసీపీ ఎం రమేశ్, రామగుండం సీఐ ప్రవీణ్‌కుమార్, ఎన్టీపీసీ ఎస్ఐ ఉదయ్‌కిరణ్ సంఘటనా స్థలానికి చేరుకున్నారు. సదరు మహిళతో మాట్లాడించడంతో అజయ్ టవర్ పైనుంచి కిందకు దిగారు. కాగా సదరు మహిళ తనను వేధిస్తున్నట్లు పోలీసులకు ఫిర్యాదు చేసినట్లు సమాచారం.

ఎన్టీపీసీలో భద్రతా వారోత్సవాల ముగింపు

జ్యోతినగర్, మార్చి 11: జాతీయ భద్రతా వారోత్సవాలు ఎన్టీపీసీలో మంగళవారం ముగిశాయి. కరీంనగర్‌లోని ఫ్యాక్టరీల డిప్యూటీ చీఫ్ ఇన్‌స్పెక్టర్ గంగాధర్‌రెడ్డి హాజరయ్యారు. ఎన్టీపీసీ ఎగ్జిక్యూటీవ్ డైరెక్టర్ చందన్‌కుమార్ సమంత జ్యోతిప్రజ్వలన చేసి వేడుకలను ప్రారంభించారు. వివిధ పోటీల్లో ప్రతిభ చూపిన ఉద్యోగులకు బహుమతులు అందజేశారు. ఈ సందర్భంగా ఎన్టీపీసీ భద్రత విభాగం డీజీఎం డీవై బహేకర్, ఎజీఎం సుప్రకాశ్ చక్రవర్తి రామగుండం, తెలంగాణ ప్రాజెక్టు భద్రతా నివేదికను సమర్పించారు.

96.45 శాతం హాజరు

పెద్దపల్లి, మార్చి11: జిల్లాలో ఇంటర్ ఫస్ట్ ఇయర్ పరీక్షలకు 96.45 శాతం విద్యార్థులు హాజరయ్యారని ఇంటర్మీడియట్ జిల్లా అధికారి కల్పన మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. మ్యాథ్స్ 1/ బాటనీ/ పోలిటికల్ సైన్స్ పరీక్షలకు 5845 మంది హాజరు కావాల్సి ఉండగా, 5638మంది హాజరు కాగా, 207 మంది విద్యార్థులు గైర్హాజరయ్యారని వెల్లడించారు.

నమస్తే తెలంగాణ CLASSIFIED

CHANGE OF NAME

*Ullendula Swetha, W/o Ullendula Ashok (Old name) H.No. 1-39/3 V/o Ayyorupally Vemulawada mandal, Rajanna Siricilla Dist., TS. my was changed to Challuri Swetha w/o Ullendula Ashok (New Name) for all purpose.
NTK-00000

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధము లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

Classified Ads
మీకు కావలసిన సమాచారం కొరకు సులభమైన మార్గం.. మన
నమస్తే తెలంగాణ
క్లాసిఫైడ్స్‌లో ప్రకటన ఇవ్వడం
4 లైన్ల ప్రకటన కేవలం 200/- మాత్రమే
ప్రతి ఎక్స్‌ట్రా లైన్‌కి 50/- మాత్రమే
3+1 స్కీం కలదు
ప్రకటనల విభాగం...
GST 5% వర్తించును
Cell: 9182 777 571
9182 777 189

గురుకులాల్లో కామన్ డైట్ అమలు చేయాలి

పెద్దపల్లి, మార్చి 11: ప్రభుత్వ గురుకులాల్లో కచ్చితంగా కామన్ మెనూ డైట్ అమలు చేయాలని.. స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ అరుణ శ్రీ సూచించారు. రంగంపల్లిలోని మహాత్మాజ్యోతిబా పూలే బీసీ బాలికల గురుకులాన్ని మంగళవారం తనిఖీ చేశారు. డార్మెటరీ, క్లాస్ రూమ్, పారిశుధ్య నిర్వహణ, భోజన హాల్, వంట గది, వంట సామగ్రి భద్ర పర్చే ప్రదేశాలను పరిశీలించారు. పిల్లలతో మాట్లాడి హాస్టల్‌లో అందిస్తున్న భోజనం నాణ్యత, పారిశుధ్య నిర్వహణ, బోధన తదితర అంశాలపై ఆరా తీశారు. రెండు రోజుల మించి గుడ్లు నిల్వ ఉండకుండా చూసుకోవాలన్నారు. డ్రైనేజీ సమస్య పరిష్కారానికి మున్సిపల్ కమిషనర్ ద్వారా ప్రతిపాదనలు తయారు చేసి పనులు త్వరలో ప్రారంభిస్తామని చెప్పారు. అనంతరం అదనపు కలెక్టర్ విద్యార్థినులతో కలిసి భోజనం చేశారు. ఇక్కడ బీసీ బాలికల గురుకులం ప్రిన్సిపాల్ మణిదీప్తి, ఉపాధ్యాయులు, తదితరులున్నారు.

షాపింగ్ కాంప్లెక్స్ పనులు ప్రారంభం

గోదావరిఖని, మార్చి 11: సింగరేణి ఆర్జీ-1 ఆధ్వర్యంలో చౌరస్తా సమీపంలో నూతనంగా నిర్మించనున్న షాపింగ్ కాంప్లెక్స్ నిర్మాణ పనులను మంగళవారం రామగుండం ఎమ్మెల్యే మక్కాన్‌సింగ్ రాజ్‌ఠాకూర్ కొబ్బరికాయ కొట్టి పనులను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ఆర్జీ-1 పరిధిలో క్వార్టర్స్ తొలగింపుతో ఆ స్థానంలో కొత్తగా దాదాపు రూఐ. 15 కోట్ల వ్యయంతో షాపింగ్ క్లాంప్లెక్స్ కోసం నిర్మాణ పనులను ప్రారంభించినట్లు పేర్కొన్నారు. రూ. 23 కోట్ల వ్యయంతో డబుల్ రోడ్స్ కాలనీ చెపడుతామన్నారు. ఇక్కడ కాంగ్రెస్ నాయకులు మహంకాళి స్వామి, బొంతల రాజేశ్, పెద్దెల్లి తేజస్వని ప్రకాశ్, పొలసాని శ్రీనివాస్, అధికారులు డీజీఎం పర్సరనల్ కిరణ్‌బాబు, ఆంజనేయులు, ఆంజనేయప్రసాద్, వరప్రసాద్, హన్మంతరావు, దుర్గప్రసాద్ ఉన్నారు.

కోల్‌సిటీ, మార్చి 11: రూ.76 లక్షలతో కొనుగోలు చేసిన రెండు బ్యాక్ హో లోడర్ యంత్రాలు, రూ.4.70 లక్షలతో కొనుగోలు చేసిన హ్యాండ్ ఫాగింగ్ యంత్రాలను స్థానిక సంస్థల అదనపు కలెక్టర్, నగర పాలక సంస్థ కమిషనర్ జే.అరుణ శ్రీతో కలిసి ఎమ్మెల్యే మక్కాన్ సింగ్ మంగళవారం ప్రారంభించారు. నగర పాలక సంస్థ ఎస్ఈ శివానంద్, ఈఈ రామన్, శానిటరీ ఇన్‌స్పెక్టర్లు నాగభూషణం, కుమారస్వామి, మాజీ కార్పొరేటర్ మహంకాళి స్వామి, బొంతల రాజేశ్, ముస్తఫా, కాంట్రాక్టర్లు విశ్వతేజ, మేరుగు రాజేష్, విక్రమ్, సిబ్బంది పాల్గొన్నారు.

కాగిత రహిత కార్యకలాపాలపై అవగాహన

రామగిరి మార్చి 11: ఈ-ఆఫీస్ విధానంలో భాగంగా సింగరేణిలోని సంస్థలోని వివిధ గనులు, విభాగాల కార్యాలయాల్లో కాగిత రహిత కార్యకలాపాలు నిర్వహించడానికి ఏరియాలోని వివిధ గనులు, విభాగాలలో పనిచేస్తున్న క్లరికల్ ఉద్యోగులకు సెంటినరీకాలనీలోని సీఎన్ సీవోఏ క్లబ్‌లో మంగళవారం అవగాహన కల్పించారు. కార్పొరేట్ ఈఆర్పీ విభాగం సీనియర్ ప్రోగ్రామర్ కే శంకర్ పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా అవగాహన కల్పించారు.

అభయ ట్రస్టు చైర్‌పర్సన్ వెల్ది కవితకు జాతీయ అవార్డు

యైటింక్లయిన్ కాలనీ, మార్చి 11: అభయ చారిటబుల్ ట్రస్టు చైర్‌పర్సన్ వెల్ది కవిత అనంత రాములు సేవకు అరుదైన గౌరవం దక్కింది. కరోనా విపత్తు సమయంలో నిరాశ్రయులకు సాయం చే